ప్రకటన

# నవంబర్ 27, 28 తేదీలలో విజయవాడలో మహా ధర్నాను విజయవంతం చేయండి

బిజెపి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా 500లకు పైగా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పడిన సంయుక్త కిసాన్ మోర్చా, వివిధ కార్మిక సంఘాల సమన్వయంతో దీర్ఘకాలంగా ఆందోళనలు సాగిస్తూ వస్తున్న విషయం తెలిసిందే.

2020-21లలో ఢిల్లీ ప్రవేశ రహదారులనే ఆవాసాలుగా చేసుకుని సంవత్సర కాలం పైగా, ప్రధానంగా, మూడు వ్యవసాయ నల్ల చట్టాల రద్దు కోసం సంయుక్త కిసాన్ మోర్చా సుదీర్ఘ ఆందోళన ఉద్యమం సాగించింది. ప్రకృతి విపత్తులకు, కరోనాకు, ప్రభుత్వ దుర్మార్గ ప్రచారాలకు, నిర్బంధాలకు, కేసులకు ఎదురొడ్డి 700 మందికి పైగా రైతుల బలిదానాలతో సాగిన ఉద్యమం ఫలితంగా మోడీ ప్రభుత్వం తాత్కాలికంగా వెనకడుగు వేయక తప్పలేదు. మూడు నల్ల చట్టాలను రద్దు చేయడంతో పాటు మద్దతు ధర,విద్యుత్ బిల్లు తదితర అంశాలపై రైతులతో చర్చించి నిర్ణయిస్తామని రాతపూర్వక హామీ నిచ్చింది. అయితే మూడు నల్ల చట్టాలను దొడ్డిదోవన ఇప్పటికే వివిధ రాష్ట్రాలలో అమలుచేస్తూ ఉండగా, రైతు సంఘాలతో సంప్రదించకుండానే ప్రమాదకరమైన విద్యుత్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టింది. మరొక ముఖ్యమైన కనీస మద్దతు ధరల అంశంపై హామీని అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఆదివాసులకు, ప్రజలందరికీ వ్యతిరేకమైన అటవీ సంరక్షణ (సవరణ) చట్టం - 2023ను ముందుకు తెచ్చింది. ఈ నేపథ్యంలో ఎస్‌కెఎమ్ దేశవ్యాపిత పిలుపులో భాగంగా నవంబర్ 27, 28 తేదీలలో విజయవాడలో జరిగే మహాధర్నాను విజయవంతంచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

**ఏపి కార్మికసంఘాల సంయుక్త వేదిక** **ఏపి రైతుసంఘాల సమన్వయ సమితి (ఏపిఎస్‌కెఎం)**